మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## మైనార్టీ కార్పోరేషన్ యూనిట్ల సంఖ్య పెంచాలి

### మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి

**పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త:**
మైనార్టీ కార్పోరేషన్ కింద ఉపాధి కోసం ఏర్పాటు చేసుకునే యూనిట్ల సంఖ్యను పెంచి మైనార్టీ నిరుద్యోగులను ఆదుకోవాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాలను కలుకొని 119 మంది ధరఖాస్తులు చేసుకోగా అందులో కేవలం మూడు యూనిట్లు ఉన్నాయని పేర్కొనడం సిగ్గుచేటన్నారు. మెదక్ జిల్లా లోనే అతిపెద్ద మండలంగా ఉన్న పాపన్నపేట మండలానికి కేవలం మూడే యూనిట్లు మంజూరు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండలానికి యూనిట్ల సంఖ్యను పెంచి మైనార్టీలు తమ కాళ్లపై తాము నిలబడేలా రుణాలు మంజూరు చేయాలని శశిధర్‌రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.

## కరెంటు బిల్లులపై ఏసిడిని రద్దు చేయాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ

**పాపన్నపేట, జనవరి 28, ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారులపై ఏసిడి పేరుతో అదనపు బిల్లులు విధించడాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుసత్యనారాయణ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ ముదిరాజ్‌లు డిమాండ్ చేశారు. శనివారం వారు వేరువేరుగా మాట్లాడుతూ సిఎం కెసిఆర్ విద్యుత్ కంపెనీలు నష్టాల్లో ఉన్నందున కాళేశ్వరం ప్రాజెక్టుల్లో మోటారు చెడిపోయి నష్టం రావడం మూలంగా అడ్డదారిన కరెంట్ బిల్లుల్లో డెవలప్‌మెంట్ చార్జ్ ఏసీడిపేరుతో వినియోగదారులపై అధిక భారం ముఓపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేసిఆర్ హయాంలో ప్రతి వస్తువు ధర పెరిగిపోవడంతో సమాన్య ప్రజల బ్రతుకు ఆగమ్యగోచరంగా మారిపోయిందని విచారం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ మరో మారు పేదల గురించి ఆలోచించి పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించేలా ఆదేశాలు జారీ చేయాలని, లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.



తహశీల్దార్ శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## రీజనల్ రింగ్ రోడ్డు సర్వేను అడ్డుకున్న రైతులు

**శివ్వంపేట, జనవరి28 ప్రభాతవార్త:**
శివ్వంపేట మండల పరిధిలోని కొత్తపేట, రత్నాపూర్, లింగోజిగూడ, పాంబండ, కొంతాన్‌పల్లి గ్రామాల మీదుగా రీజనల్ రింగ్ రోడ్డు వెళ్తున్న దృష్యా సర్వే చేస్తున్న అధికారులను ఆయా గ్రామాల రైతులు శనివారం అడ్డుకున్నారు. రైతులకు మద్ధతుగా టీపీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ అక్కడికి చేరుకొని రైతులతో కలిసి స్థానిక తహశీల్దార్ శ్రీనివాసచారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు చేస్తున్న ఆందోళనను చూసి సర్వే అధికారులు వెనక్కి తగ్గారు. ఈ సందర్భంగా టీపీసీసీ అదికార ప్రతినిది ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురి చేసి ఈ భూసర్వే చేస్తుందని ఆయన అన్నారు. అధికార పార్టీ నాయకులు తమ భూములు పోకుండా పేద, మధ్యతరగతి భూములపై సర్వే చేయిస్తున్నారని ఆరోపించారు. భూములను నమ్ముకొని జీవిస్తున్న పేద ప్రజల పొట్ట కొడుతున్నారని విమర్శించారు. కొన్ని గ్రామాల్లో అధికార పార్టీ నాయకులు తమ భూములు పోకుండా అలైన్‌మెంట్ మార్పులు చేయిస్తున్నారని తీవ్రంగా ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగేంతవరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, అన్ని గ్రామాల్లో త్వరలోనే ఈ ప్రభుత్వ తీరుపై పాదయాత్ర నిర్వహిస్తామని ఆంజనేయులుగౌడ్ హెచ్చరించారు.

## యోగా విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా సిద్దిపేట

### జిల్లా పరిషత్ చైర్మన్: వేలేటీ రోజాశర్మ



యోగ చేస్తున్న దృశ్యం

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
కరోనా లాంటి మహమ్మారులను ఎదుర్కొవడానికి యోగ సాధన అద్భుతంగా పని చేస్తుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అన్నారు. రథసప్తమి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు పై జరిగిన వేడుకల్లో అమె పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ సిద్ధిపేట..అరోగ్య సిద్ధిపేట నినాదంగా పురోగిస్తున్న మనము ప్రస్తుతం సిద్ధిపేట ప్రాంతాన్ని యోగా సిద్ధిపేటగా మార్చడానికి అందరం కృషి చేయాలన్నారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు కృషితో సిద్ధిపేట అన్ని రంగాల్లో పురోగమిస్తుందని యోగా విద్యకు కేరాఫ్ అడ్రస్‌గా వర్ధిల్లుతుందన్నారు. అన్ని వర్గాల నిరంతర యోగ సాధనతో అరోగ్యంగా ఉండాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో యోగ విద్యను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఎన్ని సంపదలు ఉన్న అరోగ్యంగా ఉండడం గొప్ప సంపదన్నారు. కాగా వాస్యమహర్షి యోగ సొసైటీ, సిద్ధిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో యోగశిక్షకులు తోట సతీష్,తోట సంధ్యల నేతృత్వంలో సామూహిక సూర్య నమస్కారాలు, యోగ అసనాలు, ప్రాణయామం చేశారు. కార్యక్రమంలో బిఅర్ఎస్, యోగ సొసైటీ నాయకులు, యోగ సభ్యులు రాధాకృష్ణశర్మ, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, పాల సాయిరాం, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, చిప్ప ప్రభాకర్,తోట అశోక్, రాజ్‌కుమార్ సురేష్, కవితరావు,సాయిచంద్, లింగమూర్తి, వేణు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి హరీష్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిద్ధిపేట అర్బన్ మండల పరిధిలోని మిట్టపల్లి గ్రామంలో పెద్దమ్మ దేవాలయ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర, అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శనివారం పాల్గొని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు మంత్రి హరీష్‌రావును సత్కరించారు. కార్యక్రమంలో బిఅర్ఎస్ నాయకులు, ముదిరాజ్ కుల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. బిఅర్ఎస్‌కు రూ.లక్ష విరాళం అందజేసిన జక్కాపూర్ గ్రామస్తులుదేశ రాజకీయాల్లో కీలక భూమిక పోషించే దిశగా అడుగులు వేయాలని బిఅర్ఎస్ పార్టీకి మద్దతుగా సిద్ధిపేట నియోజకవర్గంలో ఇప్పటీ వరకు రూ. 17 లక్షల విరాళాలు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు అందించారు. నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్ గ్రామ ప్రతినిధులు, ప్రజలు రూ. లక్ష విరాళం శనివారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీష్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఒగ్గు బాలక్రిష్ణయాదవ్, సర్పంచ్ దుర్గం పర్శరాములు, నాయకులు పెద్దన్న, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు

# వేసవిలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

### ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్ భగీరథ శాఖ అధికారులకు ఆదేశాలు



అక్కారంలో పంప్‌హౌజ్ పనులను పరిశీలిస్తున్న స్మితాసబర్వాల్

**గజ్వేల్, జనవరి 28 (ప్రభాతవార్త):**
ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఇంటింటికి త్రాగునీరు అందించాలనే సదుద్దేశ్యంతో చేపట్టిన గొప్ప కార్యక్రమం మిషన్ భగీరథ పథకం అని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్ పేర్కొన్నారు. శనివారం మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గజ్వేల్ మండలంలోని కోమటిబండ మిషన్ భగీరథ నాలెడ్జ్ సెంటర్‌లో సిఎం కెసిఆర్ ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్, మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలాది కోట్ల రూపాయలను వెచ్చించి వేలాది కిలోమీటర్ల మెయిన్ వాటర్ పైప్‌లైన్లు, ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణం, ఇంటింటికి నల్లాల బిగింపు పూర్తయి ఇంటింటికి త్రాగునీరు అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆశయం మేరకు ఇంటింటికి త్రాగునీరు అందించడంలో మిషన్ భగీరథ అధికారులు చేసిన కృషి అభినందనీయమన్నారు. ముందస్తు ప్రణాళిక బద్ధంగా పనిచేసి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వాటర్ లీకేజీలు కాకుండా సరిచూసుకొని రానున్న వేసవికాలంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా శుద్దమైన త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. వ్యవసాయానికి నీటి ప్రాజెక్టుల నుండి నీటిని విడుదల చేసేటప్పుడు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు అవసరమైన లభ్యమయ్యేలా చూసుకోవాలన్నారు. గృహాలతో పాటు రెసిడెన్షియల్, విద్యాసంస్థలు, వసతిగృహాలు, కెజిబివి, ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలకు నిరంతరాయంగా త్రాగునీరు అందించాలన్నారు. గ్రామపంచాయతీలలో స్థానిక సంస్థల అధికారుల సమన్వయంతో త్రాగునీరు సరఫరా చేయాలన్నారు. మిషన్ భగీరథ ఎస్ఈలు, ఈఈలు క్షేత్రస్థాయిలో మిషన్ భగీరత మెయిన్ గ్రిడ్ మరియు ఇంట్రా విలేజ్ పనులను పరిశీలించి నిర్మాణాలకు కలరింగ్ మరియు మిషన్ భగీరథ పేరుతో సహా వర్క్‌వైస్, గ్రిడ్‌వైస్ రిపోర్టును మార్చి చివరిలోగా అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఈఎన్‌సి జి.కృపాకర్‌రెడ్డి, సిఈ విజయ్‌కుమార్, మెగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అక్కారంలో పంప్‌హౌజ్ పరిశీలన**
గజ్వేల్ మండలం కోమటిబండలో మిషన్ భగీరథ ఇంజనీర్ల రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ సమావేశం నిర్వహించిన అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి స్మితాసబర్వాల్ మండలంలోని అక్కారంలో 40ఎంఎల్ క్లియర్ వాటర్ రిజర్వాయర్ మరియు క్లియర్ వాటర్ పంప్‌హౌజ్ పనులను పరిశీలించారు. అక్కడి నుండి కుకునూర్‌పల్లి మండలం తిప్పారంలో మల్లన్నసాగర్ అప్‌టెక్, మంగోల్ గ్రామ పరిధిలో గల గ్రావిటీ కెనాల్ క్రాసింగ్, మంగోలు గ్రామంలో 540 ఎంఎల్‌డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న గ్రావిటీ కెనాల్ క్రాసింగ్ మరియు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ల నిర్మాణములో వేగం పెంచి మార్చిలోగా పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని మిషన్ భగీరథ ఇంజనీర్లను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, ఈఎన్‌సి జి.కృపాకర్‌రెడ్డి, సిఈ విజయ్‌కుమార్, మెగా కంపెనీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## బదిలీలు ఆపాలి

### అదనపు కలెక్టర్‌కు యూఎస్పీసీ వినతి

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి28 ప్రభాతవార్త:**
పైరవీ బదిలీలు ఆపాలని, జీరో సర్వీసు బదిలీలకు అనుమతి ఇవ్వాలని, ఎస్జీటీ, ఎల్పీ స్పౌజ్ బదిలీలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూఎస్పీసీ నేతలు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియను అపహస్యం చేస్తూ, రాజకీయ పలుకుబడితో చేస్తున్న వందలాది పైరవీ బదిలీలు నిలుపుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. బదిలీల్లో కనీస సర్వీసు నిబంధనను తొలగించాలన్నారు. మిగిలిన ఎస్జీటీ, ఎల్పీ స్పౌజ్ బదిలీలు నిర్వహించాలని, 317 జీవోతో బలవంతంగా బదిలీ చేయబడ్డ వారిని స్థానిక జిల్లాలకు పంపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాలేదని వారు వాపోయారు. పైరవీ బదిలీలకు తెరలేపడం ఉపాధ్యాయుల్లో అశాంతికి కారణమతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘాలకు హామీ ఇచ్చిన విధంగా పైరవీ బదిలీలు నిలిపివేసి ఉపాధ్యాయులందరికీ బదిలీల్లో పాల్గొనే అవకాశం ఇచ్చి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగయ్య, వెంకట్‌రామ్‌రెడ్డి, పద్మారావు, టీఎస్ యూటీఎఫ్ మెదక్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్‌రావు, పద్మారావు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్, టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి నజీరోదీనదన్, నాయకులు లింబేష్, అనిలన తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న యూఎస్పీసీ నేతలు

## డబుల్ బెడ్ రూం ఇళ్ల కేటాయింపులో అక్రమాలు

### టిపిసిసి సభ్యులు వై నరోత్తం

**జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణంలో నిర్మించి ఇటీవల కేటాయించిన 312 డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో అక్రమాలు చోటు చేసుకున్నాయని టిపిసిసి సభ్యులు వై నరోత్తం ఆరోపించారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరోత్తం మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలందరికి డబుల్ ఇండ్లు కేటాయిస్తామని గొప్పలు చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కేటాయించిన వారిలో 70 మంఙకి స్వంత ఇండ్లు ఉన్నట్లు గుర్తు చేశారు. ఇండ్లు ఉన్న వారికి కాకుండా ఇండ్లు లేని వారికి ఇండ్లు కేటాయిస్తే 70 కుటుంబాలకు సౌకర్యం కల్గేదికదా అని సూచించారు. ఇండ్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో కాకుండా నిరుపేదలు, ఇండ్లు లేని వారిని గుర్తించి కేటాయిస్తే బాగుండేదన్నారు. హోతి(కె) సమీపంలో నిర్మిస్తున్న 7వందలకు గాను కేవలం 3వందల ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి మిగిలిన 4వందల ఇండ్ల నిర్మాణాలు అక్కడితోనే ఆపేశారని విచారం వ్యక్తం చేశారరు. ఆగిపోయిన 4వందల ఇండ్లను వెంటనే పూర్తి చేసి అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించాలని నరోత్తం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు మైనుద్దీన్ నాయకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న టిపిసిసి నాయకులు నరోత్తం

## మహాత్మా జ్యోతిబాపూలే కళాశాలలో ముగిసిన క్రీడలు



విజేతగా నిలిచిన టీమ్‌కు బహుమతి అందజేస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, జనవరి 28 (ప్రభాతవార్త):**
వర్గల్ మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళా గురుకుల కళాశాలలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న ఖేలో ఇండియా ఐడబ్ల్యూఎల్ అండర్-17 బాలికల ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ హోరాహోరీగా కొనసాగింది. ఫైనల్ మ్యాచ్‌లో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ వర్సెస్ కేర్ ఫుట్‌బాల్ అకాడ మీలు తలపడగా ఇందులో కేర్ ఫుట్‌బాల్ అకాడమీ నిజామాబాద్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఫుట్‌బాల్ ప్లేయర్ అండ్ తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జిపి ఫాల్గుణ, మెతుకు ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ ఎం. రవీందర్, సిద్దిపేట డిస్ట్రిక్ స్పోర్ట్స్ అండ్ యూత్ ఆఫీసర్ నాగేందర్, వర్గల్ జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డిలు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఎంజెపిటిబిసిడబ్ల్యూఆర్ ఉమెన్స్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మిదేవి, వైస్ ప్రిన్సిపాల్ గోవిందరావు, పిడికె ఇందిరా పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

## ప్రతి ఫిర్యాదుపై పోలీసులు స్పందించాలి

### -జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

**పెద్దశంకరంపేట, జనవరి28 ప్రభాతవార్త:**
పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై పోలీసులు వెంటనే స్పందించాలని జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. వచ్చిన ఫిర్యాదులపై వెంటనే బాధితులకు న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆమె అన్నారు. సమస్యలు సృష్టించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆమె సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలన్నారు. సర్కిల్ పరిధిలో పెండింగ్ కేసుల వివరాలను అల్లాదుర్గం సీఐ జార్జిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో పెద్దశంకరంపేట ఎస్ఐ బాలరాజు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికులందరికీ మోటారు సైకిళ్లు

### 55 ఏళ్లు నిండిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
వెల్ఫేర్ బోర్డులో నమోదు చేసుకొన్న భవన నిర్మాణ కార్మికులందరికీ మోటారు సైకిళ్లు ఇవ్వాలని..పెండింగ్ క్లైము నిధులు వెంటనే విడుదల చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సీఐటియూ అధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట అందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 55 యేండ్లు నిండిన భవన నిర్మాణ కార్మికులకు బోర్డు నుంచి పెన్షన్ ఇవ్వాలన్నారు. గూడు లేని నిరుపేద భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించాలన్నారు. జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ అసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ లోన్‌లు మాఫీ చేయాలి



మంత్రి హరీష్‌రావుతో జగదేవ్‌పూర్ మండల సర్పంచ్‌లు

**జగదేవ్‌పూర్, జనవరి 28 (ప్రభాతవార్త):**
నూతనంగా ఏర్పడిన చిన్న గ్రామపంచాయతీలకు రెండేళ్ళ క్రితం బ్యాంక్ లోన్ ద్వారా ట్రాక్టర్లు కొనుగోలు చేశామని, ప్రస్తుతం తమ గ్రామపంచాయతీలకు నిధులు కరువవ్వడంతో ట్రాక్టర్ లోన్‌లు చెల్లించలేమని జగదేవ్‌పూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ములుగు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ గుండ రంగారెడ్డితో కలిసి శనివారం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును కలిసి తమ సమస్యలను వివరిస్తూ వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తమ గ్రామపంచాయతీలలో కనీసం సపాయి కార్మికులకు వేతనాలు చెల్లించలేని స్థితిలో ఉన్నామని, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేని ధీన స్థితిలో ఉన్నామని, ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావు చొరవ తీసుకొని తమకు వెంటనే ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో పాటు ట్రాక్టర్ల లోన్‌లను మాఫీ చేయాలని కోరుతున్నామన్నారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్ మాట్లాడుతూ ట్రాక్టర్ల లోన్‌ల మాఫీ విషయంపై మంత్రి తన్నీరు హరీష్‌రావు సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. మంత్రిని కలిసిన వారిలో సర్పంచ్‌లు లింగాల బిక్షపతి, దుబ్బాక కుమార్, దండు లావణ్యమల్లేశం, శ్రీపతి రాజేశ్వరిరవి, నిమ్మ వెంకట్రాంరెడ్డి, కల్పనస్వామి తదితరులు ఉన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

**సంగారెడ్డి టౌన్, జనవరి 28, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11వ తారీఖున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ప్రతి కక్షిదారులు సద్వినియోగం చేసుకునేలా పోలీసు అధికారులు తమ వంతు కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు సూచించారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో పోలీసు అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌పై సమావేశం నిర్వ హించారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికారం సంస్థ ఆదేశాలు,జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, మొదటి అదనపు జిల్లా న్యా యమూర్తి సుదర్శన్ అధ్యక్షతన జిల్లా కోర్టు నందు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పోలీసు అధికారులు, సిబ్బందికి లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు. కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్‌పి రవీందర్‌రెడ్డి, సిఐ, ఎస్ఐ, కానిస్టేబుల్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా నేతాజీ సుభాష్‌చంద్రబోస్, జాతీయ బాలికల దినోత్సవం


పురస్కార గ్రహీతలతో వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, రంజిత్, రాజశేఖర్‌రెడ్డి తదితర అతిథులు

నాంపల్లి, జనవరి 29 ప్రభాతవార్త : భారత స్వరాజ్యం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమికొడితేనే వస్తుందని, గాంధీ యొక్క అహింసావాదం మాత్రమే స్వాతంత్ర్య సాధనకు సరిపోదని నమ్మి, తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరణలో పెట్టి పోరుబాటపట్టి ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అనే రాజకీయ పార్టీని, భారత జాతీయ సైన్యాన్ని స్థాపించి పోరాడిన గొప్ప భారత స్వాతంత్ర్య సమరయోధుడని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ డా. వకుళాభరణం కృష్ణ మోహన్‌రావు అన్నారు. ఆర్.కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. రంజిత్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, జాతీయ బాలికల దినోత్సవాలను వైభవోపేతంగా నిర్వహిస్తూ మన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, కళలను, భారతజాతి ప్రతిష్టను నేటి, భావితరాలకు అందించేందుకు చేస్తున్న అవిరళకృషి అద్భుతం, అనితరసాధ్యమని కొనియాడారు. ఈ వేడుకలను పురస్కరించుకొని ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా. రంజిత్ నిర్వహణలో లయన్ చిల్లా రాజశేఖరరెడ్డి సభాధ్యక్షతన తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డా. రంజిత్, వెంకటేశ్వరరావు, మంజుల, రాధిక, సూర్య, పరిమళ, ప్రశాంతి, జానకీరామ్, ఆచారి తదితరులతో కలిసి భారతజాతి చరిత్ర, సంస్కృతిక కళలను చాటి చెబూతూ ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య, సంగీత ప్రదర్శనలలో పాల్గొ న్న కళాకారులను, గురువులను నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఎక్సలెన్సీ అవార్డులు, గోల్డ్‌మెడల్స్, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ సాంస్కృ తిక ప్రదర్శనలను ఆహుతులను ఎంతగానో అలరించి ఆకట్టుకున్నాయి.

## బోర్డు అభివృద్ధికి కృషి చేస్తా: రామక్రిష్ణ


6వ వార్డు సాయిబాబా కాలనీలో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న బోర్డు సభ్యుడు రామక్రిష్ణ తదితరులు

అడ్డగుట్ట, జనవరి 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం 6వ వార్డులో రూ.40 లక్షల వ్యయంతో సీసీరోడ్డు, రూ.26 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు ఉపాధ్యక్షురాలు భానుక నర్మద, బిజెపి నేతలు భానుక మల్లికార్జున్, బాణాల శ్రీనివాస్ రెడ్డి, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాళ్ల పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు : ఎమ్మెల్యే సాయన్న


1వ వార్డు చింతల్ బస్తీలో ప్రజాసమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సాయన్న, జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, జనవరి 29 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజల సౌకర్యార్థం నిర్మిస్తున్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే జి.సాయన్న తెలిపారు. ఆదివారం 1వ వార్డు చింతల్ బస్తీ,పెద్దతోకట్ట ప్రాంతాల్లో ఆయన పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చింతల్ బస్తీలో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులు అర్థాంతరంగా నిలిచి పోయాయని మాజీ బోర్డు ఉపాధ్యక్షుడ జక్కుల మహేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన స్పందించి సిఈఓ మధుకర్ నాయక్‌తో మాట్లాడి అర్థాంతరంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నివేదిత, ముప్పిడి మధుకర్, సదానంద్ గౌడ్, బస్తీ పెద్దలు బలరామ్, క్రిష్ణ, బాబురావ్, రఘునాధ్, మధు, ప్రకాశ్, మహేందర్, మోహన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన క్వాజా వెంకటదాసు దర్గా ఉత్సవాలు


బోరబండలోని క్వాజా వెంకటదాస్ దర్గా 36వ వార్షికోత్సవంలో గంధాన్ని ఊరేగిస్తున్న భక్తులు

యూసుఫ్‌గూడ, జనవరి 29, ప్రభాతవార్త : బోరబండలోని క్వాజా వెంకటదాసు దర్గా(పిలిదర్గా) 36వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆరాధన ఉత్సవాలు సందర్భంగా దర్గా ప్రాంతంలో రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించి ముస్తాబు చేశారు. ప్రతి ఏటా శివరాత్రికి 20రోజుల ముందు ఆరాదన ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ అనీ వివిధ మతస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వలన పిలి దర్గా ఉత్సవాలు మతసామరస్యాన్ని చాటుతున్నాయని ట్రస్ట్ చైర్మన్ ఇ శ్రీనివాస్‌గౌడ్ చిస్తి తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా వట్ పల్లిలో కొలువైన హాజరత్ సయ్యద్ షామహ్మద్‌క్వాజా ఆయుబ్ సాహేద్ చిల్లా చిస్తి ఉన్నయిబి కలందర్ మీర్జాయి రహ్మతుల్లా అలయ్‌దర్గాకు ప్రతిరూపాల్ని సైట్ 3లో 36ఏళ్ళక్రితం ఏర్పాటుచేశారు. అప్పటినుండి శివరాత్రికి ఆరాదన ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. నగరంలోని ఆగాపుర,బోయగూడ దర్గాలకు చెందిన పీఠాదిపతులు హాజరయ్యారు. ఆదివారం ఉదయం నుంచే దర్గాలో ప్రత్యేక ప్రార్థనలతో పాటు కురాన్ పట్టణం ప్రసాద వితరణ జరిగింది. ఈకార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు భోజనంతో పాటు వసతులని కూడా ఏర్పాటుచేశారు.

## జీవో నెంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలి

### జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం డిమాండ్


మహాధర్నాలో ప్రసంగిస్తున్న నాగేశ్వరరావు

ధర్నాచౌక్, జనవరి 29, ప్రభాతవార్త: జీవో నెంబర్ 317 ను తక్షణమే సవరించి, బాధితులకు న్యాయం చేయాలని జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం కార్య నిర్వాహక అధ్యక్షులు నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికత మా జన్మహక్కు అనే నినాదంతో జీవో నెంబర్ 317 బాధిత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం, తెలంగాణ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేసించి నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం నియామకాలు, స్థానికత కోసం జరిగిందని గుర్తు చేశారు. స్థానికత పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో స్థానికులకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. చదివింది ఎక్కడో ఉద్యోగం అక్కడే కల్పించాలని, స్థానికత ఆధారంగానే ట్రాన్స్‌ఫర్‌లు, ప్రమోషన్లు, కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. 317 జీవోను తక్షణమే సవరించి బాధితులకు న్యాయం చేయాలని, లేనిపక్షం ఫిబ్రవరి 3 నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలను అడ్డుకునేందుకు అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ మహాధర్నా కార్యక్రమంలో 317 జీవో ఎమ్మెల్సీ అభ్యర్థి తిరుపతిరావు, ఎస్‌టియూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం గౌడ్, ఎస్‌టియూ ఎంఎల్‌సీ అభ్యర్థి బి.భుజంగరావు, సంఘం ట్రెజరర్ వినోద, నేతలు మల్లేష్, వినోద్, జెస్సికారాణి, సూర్య పాల్గొన్నారు.

## డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు: కార్పొరేటర్ అరుణ

సైదాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని జిఎ-1 కాలనీలో పర్యటించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సమస్యలన్నింటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళి, రామరాజు, వెంకట్ కులకర్ణి, పాపిరెడ్డి, నీరజ, మంజుల, వనజ, సంధ్య, లక్ష్మి, వినయ్, నాగరాజు, పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 29 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 30వ తేదీ సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కేశవగిరి ఫీడర్ పరిధిలో,12 నుంచి 2 గంటలు వరకు షాజహాన్ ఫీడర్ పరిధిలో, 3 నుంచి 5 గంటలు వరకు డార్జిలింగ్ ఫీడర్ పరిధిలో,2 నుంచి 4 గంటలు వరుక అన్వర్ కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని చార్మినార్ సిబిడి అధికారులు తెలిపారు. అత్తాపూర్ 11 కెవి ఫీడర్ పరిధిలో 10 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు,మదీనా ఫీడర్ పరిధిలో 10 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు,దూద్‌బౌలి,రూప్‌లాల్ బజార్,హైకోర్టు ఫీడర్ల పరి ధులలో 2 నుంచి 5 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు అధికారులు తెలియజేశారు.

## శాలివాహన వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా చల్లూరి రఘునందన్ రెడ్డి


ప్రమాణ స్వీకారం చేస్తున్న చల్లూరి రఘునందన్‌రెడ్డి

మలక్‌పేట, జనవరి 29 ప్రభాతవార్త: ముసరాంబాగ్ శాలివాహన వాకర్స్ క్లబ్ అధ్యక్షునిగా చల్లూరి రఘునందన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన రఘునందన్‌రెడ్డితో ఇన్స్టాలేషన్ అధికారి టి.చక్రపాణి ప్రమాణస్వీకారం చేయించారు. కార్యదర్శిగా ప్రేమ్‌కుమార్‌యాదవ్, కోశాధికారిగా సదానందం కురుమ, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్‌రెడ్డి, జగదీశ్వర్, నరసింహారెడ్డి ,లచ్చయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అంజయ్య, కమలాకర్, పిఆర్‌ఓలుగా హంసరాజ్, మురళి, డైరెక్టర్లుగా రామాచారి, రామ్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, శేష యాదవ్, మాధవరావు, గంగాధర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రాఘవరెడ్డి, పుష్పలత, కే.లక్ష్మారెడ్డిలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, మాజీ కార్పొరేటర్ తీగల సునరితరెడ్డిలు హాజరయ్యారు. నూతన కమిటీ అధ్యక్షుడిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో తీగల అజిత్ రెడ్డి, బొక్క మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, వంగల ప్రవీణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, గౌర శశిధర్, పవన్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ మార్కెట్ కమిటీ క్యాలండర్ ఆవిష్కరణ



మలక్‌పేట్, జనవరి 29 ప్రభాతవార్త: హైదరాబాద్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర కేలండర్‌ను హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అనితా నాయక్, వైస్ చైర్మన్ భూమేష్, ఎస్‌జిఎస్ దామోదర్, డైరెక్టర్లు నరేష్, సల్మాన్ ఖాన్, ఏజిఎస్ యాదగిరి, రాము యాదవ్, ప్రవీన్, గ్రేడ్..3 కార్యదర్శి రవీందర్‌రెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అనితా నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎల్లవేలల అందుబాటులో ఉండి వారికి మెరుగైన గిట్టుబాటు ధరణు ఇప్పించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు.

## ఫ్రెండ్‌షిప్ క్రికెట్ మ్యాచ్‌లో విద్యుత్ సౌధ జట్టు విజయం


59 బంతుల్లో 11 ఫోర్లతో 82 పరుగులు చేసిన వంశీమోహన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 29, ప్రభాతవార్త: ఆదివారం జరిగిన టిఎస్ ఫ్రెండ్‌షిప్ కప్ 2022-23 తెలంగాణ స్టేట్ సివిల్ సర్వీస్ (టిఎస్‌సిఎస్) జట్టుకు విద్యుత్ సౌధ మధ్య మధ్యాహ్నం 1.30 గంటలకు వాటర్‌వర్క్స్ అంబర్ పేట్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో టిఎస్‌సిఎస్ జట్టు ఓడిపోయింది. టిఎస్‌సిఎస్ మొదట బ్యాటింగ్ చేయగా, 20 ఓవర్లలో 151/6 స్కోర్ చేసింది. తరువాత బ్యాటింగ్‌కు దిగిన విద్యుత్ సౌధ జట్టు 18.5 ఓవర్లలో 152/6 స్కోర్ చేసి విజయం సాధించింది. టిఎస్‌సిఎస్‌కు చెందిన సి.వంశీమోహన్‌రెడ్డి ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్‌గా 59 బంతుల్లో 11 ఫోర్లతో 82 పరుగులు చేశాడు.

## సంక్షేమ పథకాలు కింది స్థాయి కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి

యూసుఫ్‌గూడ, జనవరి 29, ప్రభాతవార్త : బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కింది స్థాయి నుంచి నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి తీసుకువెళ్ళి పథకాలను అర్హులకు అందేలా చూసే భాధ్యత వారిపై ఉందని జూబ్లీహిల్స్ శాసన సభ్యులు, బిఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటిగోపినాథ్ అన్నారు. ఆదివారం రహ్మత్‌నగర్ డివిజన్ బూత్‌కమిటి సమావేశాన్ని డివిజన్‌లోని హెచ్ఎఫ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటుచేశారు. దీనికి స్థానిక ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ సిఎన్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ బస్తీల కాలనీలలో ఇంటింటికి అందాయని ప్రతి కార్యకర్త ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మారడానికి ప్రతికార్యకర్త ఎంతో కష్టపడ్డారని ప్రశంసించారు. డివిజన్‌లో జరుగుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణ శాశ్వత నీటి సమస్యకోసం రిజర్వాయర్ దళితుల కోసం దళిత్ స్టడీ సర్కిల్, పేద ప్రజల కోసం మల్టి పర్పస్ ఫంక్షన్‌హాల్ ఇలా కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికపుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మన్సూర్, ప్రధాన కార్యదర్శులు సుబ్బరాజు, సింగారి శ్రీనివాస్, నాయకులు నాగరాజు, షరీఫ్, రవిశంకర్, ధనూజ, జాబర్ హుస్సేన్, గని, తదితరులు పాల్గొన్నారు.

## గుర్రపు డెక్క ఆకులతో హ్యాండీ క్రాఫ్ట్స్ వస్తువుల తయారీ


పనికి రాని గుర్రపు డెక్కతో తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త: హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ మునిసిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ సంద చెరువు నుండి తొలగించిన వ్యర్థ గుర్రపు డెక్క ఆకులతో ఓ సంస్థకు చెందిన ప్రతినిధులు చక్కని హ్యాండి క్రాఫ్ట్స్ వస్తువులను తయారు చేసి ప్రశంసలు అందుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. జిల్లెలగూడలోనున్న సంద చెరువులో ఇబ్బడిముడిగా విస్తరించిన గుర్రపు డెక్క ఆకును తొలగించడానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సూచనల మేరకు ముందుకు వచ్చిన ఆలివ్ సంస్థ ప్రతినిధులు ఇటీవల వాటిని తొలగించారు. అయితే తొలగించిన గుర్రపు డెక్కతో చక్కని హ్యాండ్ పర్సులు, బుట్టలు తయారు చేసిన సంస్థ ప్రతినిధులు ప్రభావతి, మోహన్‌రెడ్డిలు ఆదివారం వాటిని జిల్లెలగూడలోని మంత్రి సబితారెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ నేపథ్యంలో వాటిని పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి సంస్థ ప్రతినిధులను ప్రశంసించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తామని అన్నారు.

## ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారు : రాకేష్ తివారీ


పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ రాకేష్ తివారీ,భక్తులు

చార్మినార్, జనవరి 29 ప్రభాతవార్త : ప్రజలు కలిసి మెలిసి ఐకమత్యంతో ఉత్సవాలను జరుపుకుంటున్నారని భాగ్యనగర్ శ్రీ మహంకాళీ జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటి చైర్మన్ రాకేష్ తివారీ అన్నారు.వసంత పంచమి సందర్భంగా మీరాలం మండి బెంగాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీ మీరాలంమండి శ్రీ మహంకాళేశ్వర దేవాలయంలో ఆవరణలో జరిగిన శ్రీ సరస్వతీ దేవి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.మీరాలం మండి శ్రీ మహంకాళేశ్వర మందిరం కమిటి చైర్మన్ గాజుల అంజయ్యతో కలిసి శ్రీ సరస్వతి దేవి విగ్రహానికి రాకేష్ తివారీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి,సంప్రదాయాలు చాలా గొప్పవని తెలిపారు.ప్రజలు ఎంతో ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహించుకుంటున్నాని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బెంగాలీలు పాల్గొన్నారు.

## చార్మినార్ ఎసిపిగా రుద్ర భాస్కర్



చార్మినార్, జనవరి 29 ప్రభాతవార్త : హైదరాబాద్ పాతబస్తీలో అత్యంత కీలకమైన చార్మినార్ డివిజన్ ఎసిపిగా రుద్ర భాస్కర్ నియమితులయ్యారు.చార్మినార్ డివిజన్ నూతన ఎసిపిగా నియమితులైన రుద్ర భాస్కర్ పాతనగరంలోని కాలాఫత్తర్ పోలీస్ స్టేషన్ సిఐగా మూడు సంవత్సరాలు,చాంద్రాయణగుట్ట ఇన్‌స్పెక్టర్‌గా రెండు సంవత్సరాలు,బహదూర్ పుర పోలీస్ స్టేషన్ డిఐగా కొద్ది నెలలు పని చేశారు.సంవత్సరం నుంచి ట్రాఫిక్ అడ్మిన్‌గా విధులు నిర్వహిస్తున్న రుద్ర భాస్కర్ చార్మినార్ డివిజన్ నూతన ఎసిపిగా నియమితులయ్యారు.చార్మినార్ ఎసిపిగా నియమితులైన రుద్ర భాస కర్ మాట్లాడుతూ అందరి సహకారంతో పాతబస్తీలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అన్ని విధాల కృషి చేస్తానని తెలిపారు. సిసిఎస్ ఎసిపిగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఆర్ దామోధర్ రెడ్డి మీర్‌చౌక్ డివిజన్ ఎసిపిగా నియమితులయ్యారు.చార్మినార్ ట్రాఫిక్ ఎసిపిగా ఉన్న శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో నల్గొండ డిటిసిలో విధులు నిర్వహిస్తున్న కె.శ్రీనివాస్ రావు (సౌత్ జోన్) చార్మినార్ ట్రాఫిక్ ఎసిపిగా నియమితులయ్యారు.చార్మినార్ ట్రాఫిక్ ఎసిపిగా నియమితులైన శ్రీనివాస్‌రావు గతంలో చార్మినార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు.

## తెలంగాణ కోసం విశ్వబ్రాహ్మణులు చేసిన త్యాగాలను మరువొద్దు

### జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి


సమావేశానికి హాజరైన జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యుడు ఆచారి

సరూర్‌నగర్, జనవరి 29 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వ బ్రాహ్మణులు అందించిన సేవలు, త్యాగాలను ఎవ్వరూ మరువద్దని జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని నాదర్‌గుల్ తోట జంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన విశ్వ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం నాలుగువ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ పునాది వేయగా ఉద్యమంలో శ్రీకాంతచారి తొలి అమరుడయ్యాడని గుర్తు చేశారు. సాధించుకున్న తెలంగాణలో ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులను చిన్న చూపు చూడొద్దనీ 50 ఏళ్ళకే విశ్వ బ్రాహ్మణులకు పింఛన్లు ఇవ్వాలనీ, అర్హులందరికీ రుణాలు, డబుల్ బెడ్ రూం ఇళ్ళు మంజూరు చేయాలని కోరారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డిలు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు తమ సహకారం ఎప్పటికీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్మోహనచారి, కార్పొరేటర్లు పసునూరి బిక్షపతిచారి, తోట శ్రీధర్‌రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, మాజీ సర్పంచ్ మర్రి హన్మంత్‌రెడ్డి, భాగ్యనగర్ డైరెక్టర్ యెల్చల సుదర్శన్‌రెడ్డి, జెనిగె మల్లేష్ యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు వేములకొండ జంగాచారి, గన్నోజు రాజుచారి, పులియోజు వెంకటాచారి, కసోజు నాయనాచారి, నారభోజు బ్రహ్మాచారి, నరేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో చిన్ననాటి నుంచే సనాతన ధర్మం, ఆధ్యాత్మిక విలువలను నేర్పించాలి

చిక్కడపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: పిల్లల్లో చిన్ననాటి నుంచే సనాతన ధర్మాన్ని, ఆధ్యాత్మిక విలువలపై వారిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్య త తల్లిదండ్రులైనే ఉందని ప్రముఖ విద్యావేత్త, న్యూఎరా విద్యాసంస్థలు, సెయింట్ ఆడమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సెయింట్ ఆడమ్స్ స్కూల్ పేరెంట్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం వారి తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించారని, అప్పుడే వారి భవిష్యత్తు బంగారు మయం అవుతుందని అన్నారు. పిల్లలకు అబ్దుల్‌కలామ్, స్వామివివేకానంద్ లాంటటి మహనీయుల చరిత్రను తెలియజేయవలసిన అవసరం ఉందని, అప్పుడే వారిలో గొప్ప మార్పు వస్తుందన్నారు. పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌ల నుంచి దూరం చేయాలంటే పుస్తకాలను చేరువచేయాలని, తద్వారా వారిలో చదువుపై ఆసక్తి పెంచే అవకాశం ఉంటుందన్నారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాసనిపుణులు, గాయకుడు కడియాల ప్రభాకర్ మాట్లాడు తూ పిల్లల్లో వ్యక్తిత్వ వికాసంపై చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం


మోతీనగర్ కమ్యూనిటీ హాల్లో శ్రీ శ్రీనివాసకళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న పీఠాదిపతులు శ్రీశ్రీశ్రీసచ్చిదానంద సరస్వతి స్వామి

యూసుఫ్‌గూడ, జనవరి 29, ప్రభాతవార్త : మోతీనగర్ ప్రాంతంలో ఆదివారం శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. వేలాదిమంది భక్తులు శ్రీనివాసుని కళ్యాణం చూసి తరించిపోయారు. మోతీనగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు, శ్రీశ్రీనివాస కళ్యాణం ట్రస్ట్ కోఆర్డినేటర్ నలమాల్పు అంజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమం శ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామి వారి దివ్య ఆశ్శీసులతో ఏర్పాటుచేశారు. ఉదయం 7:30గంటలకు మోతీనగర్‌లోని శంకర మఠం నుండి పురవీధులల్లో స్వామి వారిని పల్లకిలో ఊరేగింపుగా మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌వరకు బ్యాండు మేలాలతో భక్తుల కోలాహాలల మధ్య తీసుకుని వచ్చి కళ్యాణం జరిపించారు. వేదపండితుల మంత్రోచ్చరణలతో ఉదయం 10గంటలకు శ్రీశ్రీనివాస కళ్యాణం, అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులకు ప్రసాదాలతో పాటు వేదపండితుల ఆశీస్సులను అందజేశారు. ఆప్రాంతం అంతా భక్తి పరవశంతో మునిగి పోయింది.అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకళ్యాణ మహోత్సవంలో పలువురు రాజకీయ నాయకులతో పాటు పలువురు ప్రముఖులు సంక్షేమ సంఘాల నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కళాసంస్థలు సంస్కృతి, సంప్రదాయాలను విస్తరించడానికి కృషి చేయాలి


అతిథులను సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 29 ప్రభాతవార్త: కళాసంస్థలు సంస్కృతి, సంప్రదాయాలను విస్తరించాల్సి అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. చక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో శ్రీ రాజ రాజేశ్వరి మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ సంగీత దర్శకులు కాకాని శివ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. నిర్వాహక సంస్థ అధినేత టి.గోవిందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 'అమ్మా అని అరచినా ఆలకించవేమమ్మా' పేరుతో నాడు-నేడు సినీ సంగీత విభావరి కార్యక్రమం మధుర గాయకుడు టి.గోవిందరావు స్వరసారధ్యంలో జరిగింది. సుప్రసిద్ధ గాయకుడు చంద్రతేజ, సంగీత దర్శకులు కాకాని గానం చేశారు. అతిథులను స్వరకిన్నెర చింతలపూడి త్రినాథరావు సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సంగీత విభావరిలో గాయనీ గాయకులు ప్రముఖ గాయనీమణి అభిఖ్య, సి.రాగరేఖ, జి.అప్పలస్వామి, ఎ.సుబ్రహ్మణ్యం, ఎం.నంద గోపాల్, జి.శ్రీనివాస్, కె.శేషసాయి, జి.రామ కృష్ణ, అడ్డాల శ్రీనివాస్, ఎస్.చంద్రశేఖర్, జి.హనుమంతరావు, టిఎస్.వాణిశ్రీ, కె.వర్ధిని, ఎ.గాయత్రి, జి.శైలజ, ఎ.పి.లక్ష్మీదేవి, ఎ.అన్నపూర్ణ, ఎం.శ్రీదేవి, కె.పద్మావతి, ఎం.రాజ్యలక్ష్మి, డాక్టర్ సిహెచ్.జలజ, ఎస్.శారద, డాక్టర్ టి.ఉషశ్రీ, టి.వసుధశ్రీ, ఎస్.లలిత, ఆర్.లక్ష్మి, సిహెచ్.నాగజ్యోతి, ఎం.మాధురి, కే.వేద, కె.వైష్ణవి గానం చేశారు. కార్యనిర్వాహకులుగా ఆర్.శైలజ శ్రీనివాస్ వ్యవహరించారు.

## చంపాపేట స్మశాన వాటిక అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభం

### ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో చంపాపేట వాసులు

సైదాబాద్, జనవరి 29 ప్రభాతవార్త: చంపాపేటలోని స్మశాన వాటిక అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని రూ.43 లక్షలను మంజూరు చేయించడంతో చంపాపేట వాసులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దహన సంస్కారాల కోసం అవసరమయ్యే సదుపాయాల కల్పనతో పాటు స్మశాన వాటికను ఆధునీకీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల రఘుమారెడ్డి, ముడుపు రాజిరెడ్డి, రోజా రెడ్డి, మంద సత్యనారాయణరెడ్డి, దాసరి కృష్ణారెడ్డి, సామ శ్రీకాంత్‌రెడ్డి, గూడూరు మధుసూధన్‌రెడ్డి, సామ రంగారెడ్డి, సామ యుగేందర్‌రెడ్డి, జిట్ట తిరుపతిరెడ్డి, జంగయ్య, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం రవీంద్రనగర్ బస్తీవాసుల వినతి


సమస్యలపై డిప్యూటీ మేయర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బస్తీవాసులు

తార్నాక, జనవరి 29 ప్రభాత వార్త: రవీంద్రనగర్, పార్థివాడ బస్తీవాసులు బస్తీలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర నాయకులు మోతె శోభన్ రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా డ్రైనేజీ పైపులైన్, రోడ్డు నిర్మాణం పనులను చేయించాలని వారు డిప్యూటీ మేయర్‌ను కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. గతంలో స్మశానవాటిక, రోడ్డు పనులు చేయించిన డిప్యూటీ మేయర్‌ను వారు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు పాల్గొన్నారు.


ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్న చిన్నారులతో ధనలక్ష్మి, సంధ్యారాణి, అనంతలక్ష్మి


నీలం మధు ముదిరాజ్‌ను సన్మానిస్తున్న కానుకుంట గ్రామ నాయకులు

## అన్నివర్గాల సంక్షేమం బిఆర్ఎస్‌తోనే సాధ్యం

### చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్

**గుమ్మడిదల, జనవరి 29, ప్రభాతవార్త:** అన్ని వర్గాల సంక్షేమ బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికి ఘనంగా పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఆయన సొంత నిధులతో నిర్మించిన రజక సంఘం షెడ్డును నీలం మధు ముదిరాజ్ చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలో గౌడ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లిద దేవాలయానికి ఒక లక్ష రూపాయల విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ కుల మత వర్గాల అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్నారు. ఆయనకు ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తితో అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తను నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తున్నారన్నారు. తనకు అండగా నిలుస్తున్న ప్రజల స్ఫూర్తితో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన భరోసా నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మండల వైస్ ఎంపీపీ నక్క మంజులవెంకటేష్ గౌడ్, రజక సంఘం గ్రామ అధ్యక్షులు నర్సింలు, శేఖర్, రజక సంఘం సభ్యులు పోచయ్య, సిహెచ్ వెంకటేష్, సోమల యాదగిరి, మల్లేష్, భాను, సత్తయ్య, రమేష్, తిరుపతి, బిక్షపతి, కృష్ణ, యాదయ్య, సత్తయ్య, పుట్ట నాగులు, మురళి, వినయ్, నరేష్, నవీన్ణ, రాజు, సుధాకర్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**దుబ్బాక,(భూంపల్లి) జనవరి 29, ప్రభాతవార్త :**


ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపి, ఎమ్మెల్సీ

అరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికి ప్రభుత్వం అన్ని రకాలుగా కృషి చేస్తుందని మెదక్ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. భూంపల్లి అక్బర్‌పేట మండల పరిధిలోని ఖాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోణార్క్ అసుపత్రి అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. గతంలో పట్టణానికే పరిమితమైన కార్పోరేట్ వైద్య సేవలు నేడు ఆరోగ్య శ్రీ పథకం మూలంగా గ్రామాలకు రావడం జరిగిందన్నారు. సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులు పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాకు మెడికల్ కళాశాలను ఇచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను పేదలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి పునాది

### బిజెపి జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి


పార్టీ కండువ కప్పి ఆహ్వానిస్తున్న నరేందర్‌రెడ్డి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 29, ప్రభాతవార్త:** పార్టీ బలోపేతం, కార్యకర్తల కృషిపైనే ఆధారపడి ఉంటుందని జిల్లా బిజెపి అధ్యక్షులు నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాడు పార్టీ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో యువకులు, మహిళలు భారీ సంఖ్యలో బిజపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు, ప్రజలు, యువత రాష్ట్రంలో బిజెపి పాలన కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. సమావేశంలో పాల్గొన్న శివరాజ్ పాటిల్ మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం కావాలంటే యువత ఏకతాటిపై నిలబడి, బిజెపికి మద్దతు పలకాలని కోరారు. ఈ సమావేశంలో సంగారెడ్డి నియోజకవర్గం పాలక్ మోహన్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పోచారం రాములు, నాయకులు సత్యానారాయణ, కొండపూర్ జగన్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయ నిధి

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**నర్సాపూర్, జనవరి 29 ప్రభాతవార్త:**

సిఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నర్సాపూర్ పట్టణంలోని సునీతాలక్ష్మారెడ్డి నివాసంలో సునీతాలక్ష్మారెడ్డి చేతుల మీదుగా సిఎం సహాయ నిది చెక్కులను పంపిణీ చేశారు. ఈమేరకు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డె పల్లి గ్రామానికి చెందిన శంకర్ అనారోగ్యంతో గత కొన్నిరోజుల నుండి బాధపడుత్నుందున ఆయనకు నీమ్స్‌లో మెరుగైన చికిత్స అందించేందుకు సిఎం సహాయనిధినుండి మంజూరైన అక్ష రూపాయిల ఎల్ఓసి చెక్కును ఆదివారం నర్సాపూర్‌లో అందించడం జరిగింది,ఈ చెక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె బాధితుడికి సూచించారు. ఈకార్యక్రమంలోబిఆర్ఎస్ నాయకులు సత్యంగౌడ్, చింత స్వామి,నాయకులు సుధాకర్‌రెడ్డి నాగెశ్, రమేశ్ తదతితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

### అంతర్జాతీయ రజిత పతాక విజేత అభిషేక్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 29, ప్రభాతవార్త:**

ఫ్రిబ్రవరి 5 నుండి 9 వరకు ఒరిస్సాలోని పూరిలో జరిగే 44 జాతీయ స్థాయి సీనియర్‌సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లోరాణించాలని సాఫ్ట్‌బాల్ అంతర్జాతీయ క్రీడాకారుడు ఏషియన్ చాంపియన్ షిప్‌ల రజిత పతాక విజేత అభిషేక్ గౌడ్ అన్నారు. నర్సాపూర్‌లోని గిరిజ గురుకుల సాఫ్ట్‌బాల్ అకాడమీలో జరుగుతున్న తెలంగాణ పురుషుల జటుట్ల శిక్షణ శిభిరాన్ని ఆయన సందర్శించి క్రీడాకారులకు మెళుకువలు తెలియ జేశారు.ఈ శిక్షణలో కోచ్ నేర్పిన మెళుకువలను సరిగి సాధన చేసి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిబ కనబరచాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అపోపియేసన్ ప్రధన కార్యదర్శి శోభన్‌బాబు, రాష్ట్ర జట్టు చీఫ్ కోచ్ నరేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ సుందర్ శర్మ, అకాడమఅ కోచన షానవాజన లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం

### టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**సంగారెడ్డి, జనవరి 29, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటుతోనే రైతులకు, ప్రజలకు, యువతకు న్యాయం జరుగుతుందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. హత్నూర మండల కాసాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి రాజి రెడ్డి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు విసుగెత్తిన ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిష్టయ్య కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, టిపిసిసి మైనార్టీ సెల్ హకీమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం, మాజీ సర్పంచ్ కృష్ణ, యూత్ కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు రియాజ్ అలీ, నర్సాపూర్ నియోజకవర్గ ఉపాధ్యఓఉలు సందీప్ మెదక్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఎస్‌యు మణిదీప్, హత్నర మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వరి


కండువకప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

గుంతం కృష్ణ, పల్పనూర్ సర్పంచ్ ఆంజనే యులు, శ్రీకాంత్, నూతనంగా ఎన్నుకోబడిన కాసాల గ్రామ అధ్యక్షులు కోట గళ్ల వెంకటేశం, ఉపాధ్యక్షులు బక్క భూమయ్య, ప్రధాన కార్యదర్శి దేవేందర్, టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరిన ఆందోల్ ఆశయ, దండు శంకర్, ఎరుకల రాములు, నాయకోటి మొగులయ్య, అనిల్ కోటగళ్ల గడ్డమీది రాజు, బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ చేరిన వాలుపై తెర అనిల్, కోటగళ్ల సాయికుమార్, కాంగ్రెస్ పార్టీ కాసాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు

**నర్సాపూర్, జనవరి 29 ప్రభాతవార్త:** బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విదాలకు విసుగు చెందిన కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీల నాయకులు చేరుతున్నట్లు టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కపి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ మేరకు టిపిసిసి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై విసుగు చెంది ఆయా పార్టీలకు చెందిన ఆ యా పార్టీలక రాజీనామా లు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈమేరకు సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన సుమారు 80 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు మేలు జరుగుతుందని అన్నారు.రానున్న ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నాధీమాను వారు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు మల్లేషం, నాయకులు శ్రీనివాస్‌గుప్త, కిష్టయ్య, మనిదీఫ్, సురేశ్‌నాయక్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు తదితరలున్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.3.6 లక్షల విరాళం


విరాళం అందజేస్తున్న డాకని రాజమణి కుమార్ దంపతులు

**గజ్వేల్, జనవరి 29 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్‌లో నిర్మిస్తున్న శ్రీ ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన డాకని రాజమణి కుమార్ దంపతులు ఆదివారం రూ.3 లక్షల 6వేల 9 రూపాయల విరాళాన్ని అంబేద్కర్ సంఘం కులపెద్దలు సాయిరాములు, ఈది దుర్గయ్యలకు అందజేశారు. ఈ సందర్భంగా రాజమణి కుమార్ దంపతులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణ అభివృద్ధి కోసం తమవంతు సహాయం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండ్ర నర్సయ్య, నర్సి చంద్రయ్య, నర్సయ్య, డాకని మల్లయ్య, ఈది యాదగిరి, డాకని బిక్షపతి, సల్ల శ్రీనివాస్, లష్కర్ యాదగిరి, గుండ్ర రామచంద్రం, డాకని దత్తయ్య, చిత్ర ఆర్ట్స్ నర్సింలు, గుండ్ర యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్‌ను వీక్షించిన బిజెపి, బిజెవైఎం నాయకులు

**గజ్వేల్, జనవరి 29 (ప్రభాతవార్త):**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి ముట్రాజ్‌పల్లి 197వ పోలింగ్ బూత్‌లో ప్రధాని నరేంద్రమోడి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బిజెపి, బిజెవైఎం నాయకులు ఆదివారం వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం అని మన దేశం కూడా ప్రజాస్వామ్యానికి తల్లి అని, భారతీయులమైన మనం కూడా గర్విస్తున్నామని, ఇది శతాబ్దాలుగా మన పనిలో అంతర్భాగంగా ఉందని, స్వతాహగా మనది డెమోక్రటిక్ సొసైటీ అని మన్ కీ బాత్‌లో ప్రధాని నరేంద్రమోడి మాట్లాడినట్లు తెలిపారు. గడిచిన కాలంలో సాధించిన ఘనత గుర్తుచేస్తూ భవిష్యత్తు ప్రణాళికలకు మార్గాన్ని సుగమం చేసే గొప్ప కార్యక్రమమే మన్ కీ బాత్ కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు మర్కంటి ఏగొండ, ఉపాధ్యక్షుడు రాములు, దినేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.


మన్ కీ బాత్ లైవ్‌ను వీక్షిస్తున్న బిజెపి, బిజెవైఎం నాయకులు


మంత్రి హరీష్‌రావు నుంచి ఎఫ్ఎస్ఎస్ఎఐ సర్టిఫికెట్ అందుకుంటున్న మార్కెట్ కమిటీ చైర్మన్, పాలక వర్గం

## ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన అభివృద్ధి

### మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, జనవరి 29, ప్రభాతవార్త : సిద్దిపేట సమీకృత మార్కెట్ యార్డులో స్వచ్ఛత, పరిశుభ్రత, నాణ్యత నిర్వహణ కూరగాయలు, మాంసం, పండ్లు, పూల అమ్మకాలతో గుర్తింపు లభించిందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత మార్కెట్ యార్డుకు ఇటీవల జాతీయ స్థాయిలో ఎఫ్ఎస్ఎస్ఎఐ గుర్తింపు రావడంతో శుక్రవారం రాత్రి మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి పాలక వర్గంతో కలిసి సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ స్వచ్ఛమైన కూరగాయలు, మాంసం వలన ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికే అధిక ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే నిజమైన అభివృద్ధి అన్నారు. సిద్దిపేటలో నిర్మించిన సమీకృత మార్కెట్ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సిద్దిపేట సమీకృత మార్కెట్‌కు సర్టిఫికెట్ రావడం సంతోషం వ్యక్తం చేస్తూ పాలక వర్గాన్ని మంత్రి అభినందించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ గంప రామచంద్రరావు, డైరెక్టర్లు దరిపల్లి శ్రీను, కనకయ్య, సంతోష్, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

**వర్గల్, జనవరి 29 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో ఈనెల 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరిగిన కేలో ఇండియా అండర్-17 రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ క్రీడలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రామ్‌గారి గణేష్, ట్రెజరర్ రామ్‌గారి నర్సింలు, చక్రపాణిగౌడ్, సుగుణాకర్, జాయింట్ సెక్రటరీ ఎల్లయ్య, సభ్యులు రామ్‌గారి శ్రీధర్, ప్రకాష్, స్వామి, విట్టల్, బాలబ్రహ్మచారి, శ్రీకాంత్, స్వామి, రాజు, రవిలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేలో ఇండియా ఉమెన్స్ ఫుట్బాల్ డెవలప్మెంట్ కోసం అండర్-17 డబ్ల్యూఎల్ లీగ్‌ని మొదటి ఎడిషన్‌గా దేశవ్యాప్తంగా ప్రారంభించడం జరిగిందని వారు తెలిపారు. ఇందులో భాగంగా మన రాష్ట్రంలో తెలంగాణ ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అయిన జిపి పాల్గునను తాము కలిసి ఫుట్బాల్ క్రీడలను తమ వద్ద నిర్వహించాలని అడుగగా వెంటనే స్పందించి క్రీడల నిర్వహణ బాధ్యతను తమ గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్‌కు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ క్రీడలను గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్, బిసి వెల్ఫేర్ సొసైటీ వారు సంయుక్తంగా నిర్వహించి విజయవంతం చేయడం జరిగిందన్నారు. అలాగే గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, స్పాన్సర్ డాక్టర్ ఎం.రవీందర్‌లు సైతం తమ సహకారాన్ని అందించగా ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ నాగరాజు మా వెన్నంటే ఉండి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. కేలో ఇండియా అండర్-17 ఫుట్బాల్ క్రీడల్లో విజయం సాధించిన కేర్ ఫుట్బాల్ అకాడమీ ఇండియన్ ఉమెన్స్ లీగ్‌లో తెలంగాణ తరపున పాల్గొంటుందని పేర్కొన్నారు. గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ గత మూడు సంవత్సరాల కాలంలో 2021 జనవరి 27న సిఎం కప్ సీనియర్స్ మెన్స్, 2021 ఆగస్టు 29న నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా అండర్-14 కప్ బాయ్స్, 2021 సీనియర్ నేషనల్ ఉమెన్స్ కప్, 2022 ఫిబ్రవరి సిఎం కప్ క్రీడలను నిర్వహించగా 2023 జనరిలో ఎడబ్ల్యూఎల్ లీగ్ సీజన్ల వారీగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ విధంగానే గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ ఇయర్ క్యాలెండర్‌గా వింటర్ క్యాంప్స్, సమ్మర్ క్యాంప్స్, బేబీ లీగ్స్ ఇలా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పేరు తెచ్చుకుందని తెలిపారు. మరిన్ని భవిష్యత్తు కార్యాచరణాలను త్వరలోనే ప్రకటిస్తామని క్లబ్ సెక్రటరీ రామ్‌గారి గణేష్ వెల్లడించారు.


క్రీడాకారులతో గజ్వేల్ ఫుట్‌బాల్ క్లబ్ ప్రతినిధులు

# సైబర్ నేరాలపై జాగ్రత్త పడాలి : ఎస్ఐ సత్యనారాయణ

**మెదక్, జనవరి 29, ప్రభాతవార్త:**

సైబర్‌నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి, టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు ప్రజల డబ్బును దోచుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈమెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారని రేగోడ్ ఎస్ఐ సత్య నారాయణ అన్నారు. మండల కేంద్రమైన రేగోడ్ లోని గాంధీ విగ్రహం వద్ద ఆదివారం ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రజలు, విద్యార్థులు, యువకులు అనవసర లింక్‌లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాలపై ఎస్ఐ వివ రించారు. గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్స్ కాల్స్, వాట్సాప్, ఓటీపీలువస్తే ఎవరికి చెప్ప వద్దని ప్రజలకు సూచించారు. కొందరు అమాయ కులు వారి ఉచ్చులో పడి జేబులు గుల్ల చేసుకుం టున్నారన్నారు. సోషల్ మీడియా వేదికగా సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని తెలిపారు. లాటరీలు, రివార్డులు, జాబ్స్, కమీషన్లు, డిస్కౌంట్ల పేరుతో సలభంగా డబ్బు సంపాదించుకోవచ్చని ప్రజలకు ఆశచూపి, నిలువునా ముంచుతున్నారన్నారు. బ్యాంక్ నుండి మాట్లాడుతున్నామని ఆధార్ నెంబర్ చెప్పండి.


నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సత్యనారాయణ

మీ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ చెప్పండి, మీ ఏటీఎం పనిచేయడం లేదని, మీరు కారు గెలుచుకున్నారని, మనీ ఇన్వెస్ట్‌మెంటన పేరుతో క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామని, ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసగిస్తూ తెలియకుండానే డబ్బులు కాజేస్తున్నారని తెలిపారు. అనవసర యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వాట్సాప్ నెంబర్లకు వచ్చే మెసేజ్‌లు, సెల్‌ఫోన్‌కు వచ్చే మెసేజ్‌లు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చే అనవసర లింకులు ఓపెన్ చేయొద్దని, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండా లని చెప్పారు. అన్‌లైన్, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని, తగిన జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు ఎస్ఐ సత్యనారాయణ సూచించారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ వస్తే పోలీసులను సంప్రదిం చాలని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తోపాటు పోలీసులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## గడ్డం ప్రవీణ్‌ది హత్యా.. ఆత్మహత్యా ....!?

### -యువతితో పాటు మరో ఇద్దరితో కలిసి హతమార్చిందని అనుమానాలు

**హుస్నాబాద్, జనవరి 29, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలో శనివారం గడ్డం ప్రవీణ్ (25) ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ప్రవీణ్ ఆత్మహత్యకు ప్రధాన కారణం యువతి ప్రేమే కారణమని అతడి బంధువు లేతాకుల శ్రావణ్ అంటున్నారు. ఈ విషయంపై తాను అనుమానిస్తున్న విషయాలపై ప్రభాత వార్త ఎదుట చెపుతూ వాపోయారు. హుస్నాబాద్ పోలీసులు ఆత్మహత్య సంఘటనకు సంబంధించి సమగ్రంగా దర్యాప్తును చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రవీణ్ మృతికి ముందు ఒక పథకం ప్రకారం మండలంలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన యువతి తాను చాటింగ్ చేస్తూ ప్రవీణ్‌ను బల వంతంగా మామిడితోటకు రప్పించిందని చెపుతునా న్నరు.పొట్లపల్లి యువతి తో పాటు ముగ్గురు వ్యక్తులు రెండు వాహనాలపై సంఘటనా స్థలానికి చేరువలో ఉండటం అనుమానానికి తావిస్తోందని సంఘటన అనంతరం ప్రవీణ్ కుటుంబీకులకు సమాచారం చేరవేసిన ప్రేమికురాలు తాను సైతం కలిసి వచ్చిన స్నేమతులతో కలిసి వారి వాహనాలపై కలిసి వెళ్ళిందని లేతాకుల శ్రావణ్ చెబుతున్నారు,ఈ సంఘటనపై హుస్నాబాద్ పోలీసులు సమగ్రంగా విచారణ జరపాలని శ్రావణ్ పోలీసులను విజ్ఞప్తి చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

### -మరో నలుగురికి తీవ్ర గాయాలు

**ములుగు, జనవరి 29 (ప్రభాతవార్త):** ములుగు మండలం వంటిమామిడి రాజీవ్ రహదారిపై కారు పల్టీకొట్టి యువకుడు మృతిచెందిన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. ములుగు ఎస్ఐ రంగ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామానికి చెందిన ఎండి.మోజొద్దీన్(22) ఎల్ఈడి ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. పనిలో భాగంగా శుక్రవారం ఆర్డర్ తీసుకోవడానికి కరీం నగర్ వెళ్ళాడు. తిరిగి ఆదివారం కరీంనగర్ నుండి కారులో బయలుదేరి హైద్రాబాద్ వస్తున్న క్రమంలో ఉదయం 7 గంటల సమయంలో ములుగు మండలం వంటిమామిడి గ్రామ శివారులో రాజీవ్ రహదారి పక్కన ఉన్న చెట్లకు కారు అతివేగంగా ఢీకొట్టి బోల్తా పడడంతో మోజొద్దీన్ అక్కడికక్కడే మృతిచెందగా కారులో అతనితో పాటు ప్రయాణిస్తున్న డ్రైవర్, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన నలుగురిని వైద్యం నిమిత్తం 108 అంబులెన్స్‌లో స్థానిక ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్ శ్రీధర్ అజాగ్రత్త వల్లనే ఈ ప్రమాదం సంభవించిందని మృతుని కుటుంబసభ్యులు ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగ కృష్ణ తెలిపారు.

## సత్యనారాయణ కుటుంబసభ్యులకు ఎఫ్‌డిసి చైర్మన్ పరామర్శ


సత్యనారాయణ అంత్యక్రియల్లో పాల్గొన్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, జనవరి 29 (ప్రభాతవార్త):** వర్గల్ మండలం మైలారం గ్రామానికి చెందిన కొలిచెలిమ సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా ఆదివారం రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్య క్రియల్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ మృతి తనను కలచివేసిందని, బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అయితే మృతుడు సత్యనారాయణకు ముగ్గురు కూతుర్లు ఉండగా చిన్న కూతురు భార్గవి తలకొరివి పెట్టడం బాధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట నేతలు రమేష్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు కనకయ్య, నాయక్ తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేత

**మర్కుక్, జనవరి 29 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన తెడ్డు యాదయ్య మూడు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బిఎస్పీ నాయకులు ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. వీరితో పాటు బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు ఓంప్రకాష్, కార్యదర్శి నరేష్, నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి కర్ణాకర్, ఉపాధ్యక్షుడు గుర్రం ఎల్లం, మండల అధ్యక్షుడు అశోక్, నాయకులు నవీన్, వంశీ, నితిన్, ప్రశాంత్, అనిల్, నవీన్, చిట్టిబాబులు ఉన్నారు.

## అంశాల స్వామి మృతి పట్ల సంతాపం


అంశాలస్వామి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**రాయపోల్, జనవరి 29, ప్రభాతవార్త :** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడెంకు చెందిన ఫ్లోరోసిస్ బాధితుడు, వికలాంగుడు అంశాల స్వామి మృతి చెందడంతో రాయపోల్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించారు వికలాంగుల హెల్పింగ్ సొసైటి జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేశం, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..అంశాల స్వామి మృతి చెందడం చాలా బాధకరమని, అతని ఆత్మకు శాంతి చేకూరాలని వారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు తాటికొండ కనకరాజు, పుల్లయ్యగారి పెంటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం

**గుమ్మడిదల, జనవరి 29, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామంలో సయ్యద్ ఖలీల్ హుసేన్ చేతికి ఆపరేషఎన్ అయి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న నల్లవల్లి ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి ఆయ మొక్క కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని నలవల్లి సర్పంచన దోమదుగు శంకర్ ద్వారా అందించడం జరిగింది. వీరితో పాటు తలారి రాజు అనే యువ డ్రైవర్ యాక్సిడెంట్ అయ్యి బాధపడుతున్న విషయాన్ని తెలుసుకొని అతనికి కూడా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఎట్టి పరిస్థితులలో కష్టాలలో ఉన్న వారికి తప్పకుండా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీటీసీ ప్రభాకర్‌రెడ్డి తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గుమ్మడిదల మండల సోషల్ మీడియా అధ్యక్షులు నల్లవల్లి వార్డ్ సభ్యుడు ఫయాజ్, షరీఫ్, ముదిరాజ్ సంఘం అధయక్షులు తలారి శోభన్, గువ్వల బాలయ్య, బొడ్డు ప్రభాకర్, సయ్యద్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు కీర్తికి జాతీయ పురస్కారం

**కొందుర్గు, జనవరి 29, (ప్రభాతవార్త) :** కళా రంగంలో అందిస్తున్న సేవలను గుర్తించి షాద్‌నగర్ పట్టణానికి చెందిన పోమాల కీర్తి నటరాజ కళా నిలయం సంగీతం నృత్య శిక్షణ సంస్థ కళాకారిణికి జాతీయ పురస్కారం అందజేశారు. హుస్నాబాద్‌లో జరిగిన యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద మరియు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిల సంద ర్భంగా జాతీయ పురస్కారాల ప్రధానోత్సవం జరిగింది. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి పురస్కారాలను అందజేయడం జరిగింది. తెలుగు వెలుగు సాహితీ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలబోజు మోహన్‌రావు, తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు రాజ్‌కుమార్, డాక్టర్ వెంపటి శ్రావణి ప్రపంచ ప్రఖ్యాత నృత్య దర్శకురాలు గిన్నిస్ వరల్డ్ అవార్డు గ్రహీత చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు.



రథానికి ప్రత్యేక పూజలు కమిటి సభ్యులు

## జోగినాథస్వామి రథానికి ప్రత్యేక పూజలు

**జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త:** జోగినాథ రథానికి శనివారంనాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథసప్తమిని పురస్కరించుకుని ఆలయ పూజారి భద్రప్ప ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రథోత్సవ కమిటి అధ్యక్షులు డాకూరి శివశంకర్, ఎఎంసి మాజీ ఛైర్మెన్లు డి.బి.నాగ భూషణం, మల్లిఖార్జున్‌గుప్త, మాజీ ఎంపిపి రామాగౌడ్, సభ్యులు చాలప వెంకటేశం, వడ్ల మాణయ్య, తుపాకుల సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడికి సన్మానం

**జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త:** జోగిపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా బస్వ సత్యప్రకాశ్ ఏకగ్రీవంగా ఎన్నిక అయిన సందర్భంగా ఆయనను శనివారంనాడు బృందావన్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలు, పూల మాలలతో ఘణంగా సన్మానించారు. సంఘ అభివృద్ధికి కృషి చేయాలని అసోసియేషన్ సభ్యులు ఆకాంక్షించారు.కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు అల్లె శ్రీకాంత్, సభ్యులు రవీందర్, లక్ష్మన్‌గుప్త, శర్మ, పి.సంతోష్, కే.నాగరాజు, క్రిష్ణ, లక్ష్మన్, జి.సంతోష్, శ్రీనివాస్, రఘు, మనికంఠ, దత్తు, సత్యనారాయణ, అయ్యప్ప, విజయ్ పాల్గొన్నారు.

## లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నేత్రవైద్య శిబిరం



కంటి పరీక్షలు చేసుకుంటున్న జోగిపేట మెజిస్ట్రేట్ ధనలక్ష్మి

**జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీస్ కమిటి ఆధ్వర్యంలో శనివారంనాడు నేత్రవైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇందులో కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు, జైలు సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం జోగిపేట మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ ధనలక్ష్మి సమక్షంలో నిర్వహించబడింది. ఎజిపి వర్మ, డాక్టర్ అశోక్, బార్ సెక్రెటరీ శ్రీకాంత్, లింగమయ్య, నర్సింలు, ఎస్ఐ సామ్యానాయక్ పాల్గొన్నారు.

## హెల్మెట్ లేకుండా వాహనాలు తోలితే కేసులు

**-జహీరాబాద్ సిఐ తోట భూపతి**



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సిఐ తోట భూపతి

**జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** హెల్మెట్ లేకుండా వాహనాలను తోలితే కేసులు నమోదు చేస్తామని జహీరాబాద్ పట్టణ సిఐ తోట భూపతి హెచ్చరించారు. పట్టణంలో హెల్మెట్ లేకుండా వాహనాలను నడుతపుతున్న వాహన చోదకులను పట్టణంలోని పోలీసు ఠాణా ఆవరణలో అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు తోలితే ప్రమాదాలు జరిగితే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ఆస్కారం ఉంటుందని, తమ కుటుంబ సభ్యుల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని విధిగా వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ కే శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కల్గి ఉండాలి

**నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి అనిత**



న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న అనిత

**నర్సాపూర్, జనవరి 28.ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కల్గి ఉండాలని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి కె.అనిత అన్నారు. శనివారం నర్సాపూర్ మండలం లోని నారాయణపూర్ గిరిజన గురుకుల పాఠశాలలో కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో న్యాయమూర్తి అనిత మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచాన్ని దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదువుకోవాలని విధ్యార్థులకు సూచించారు.బాల్య వివాహాలు, పిల్లల హక్కులు, సైబర్ నేరాలపై క్లుప్తంగా వివరించారు. బాషా పరిజ్ఞానాన్ని పెంచుకొని నేటి సమాజం పోకడలపై సందేశాత్మక విషయాలను తెలియజేశారు. ఈకార్యక్రమంలోపాఠశాల ప్రిన్సిపాల్ మమత, న్యాయవాది ఏజిపి సత్యనారాయణ, న్యాయవాదులు ప్రకాష్,స్వరూపరాణి , సుధాకర్, మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

### సన్‌స్టోన్ జాతీయ స్కాలర్‌షిప్ పరీక్ష

భారతదేశంలోని ప్రముఖ ఉన్నత విద్యాస్టార్టప్‌లలో ఒకటైన సన్‌స్టోన్ 50 సంస్థల్లోని, 35 నగరాల్లో ఉనికిని కలిగి ఉంది. పాఠశాల విద్యా ర్థుల కోసం జాతీయ స్కాలర్‌షిప్ పరీక్షను నిర్వహించింది. 12వ తర గతి విద్యార్థులకు వారి అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులను ఎంపిక చేయ డంలో సహాయపడే లక్ష్యంతో ఈపాన్ ఇండియా పరీక్ష 2000 పాఠశాలలతో కలిపి నిర్వహించబడింది. 1.5లక్షల కంటే ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొన్నారు. సన్‌స్టాన్ ప్రయోజనాలను అందించే కళాశాలలను ఎంచు కునే విద్యార్థులు రూ.1వరకు స్కాలర్‌షిప్‌లను గెలుచుకునే అవకాశం కూడా పొందుతారు.

### దేశానికి పిల్లలే పునాది అని ఎల్‌జీ విశ్వాసం

బలమైన చైతన్యవంతమైన శక్తివంతమైన భారతదేశాన్ని నిర్మించగల దేశానికి పిల్లలే పునాది అని ఎల్జీ విశ్వసిస్తుందని ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా రీజనల్ బిజినెస్ హెడ్ శశికిరణ్‌రావు అన్నారు. జడ్పీహెచ్ఎస్ చిట్కుల్ స్కూల్‌లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణ తంత్ర వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈవెంట్‌లో 500 కంటే ఎక్కువ మంది విద్యార్థులు చురుగ్గా పాల్గొన్నారు. పలు పోటీల్లో గెలు పొందిన వారికి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.

# కేజీబీవీ విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు

**కంగ్టి, జనవరి28 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కంగ్టిలోని కేజీబీవీ విద్యాలయంలో శనివారం నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలను ప్రేమ పేరుతో మోసం చేస్తున్నారని, ఫోన్‌లో మేసేజ్‌లు, చాటింగ్‌లు చేయవద్దని, అపరిచిత వ్యక్తులతో దూరంగా ఉండాలని విద్యార్థినిలకు సూచించారు. ఏవైనా ఇబ్బందులకు గురైతే 100కు ఫోన్ చేయాలన్నారు. తల్లిదండ్రులు సంబంధం, పెళ్లి అని బాల్యవివాహాలు చేసుకోమని ఏమైనా ఇబ్బందులు కలిగిస్తే పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయవచ్చని విద్యార్థులకు సూచించారు. కొందరు ఆడపిల్లలు తమ తల్లిదండ్రుల దగ్గర కూడా చిత్రహింసలకు గురవుతున్నారని, తాము రోజువారీ వచ్చే కేసులు పరిష్కరిస్తుంటే ఇలాంటి కేసులే ఎక్కువగా బయటపడుతునాన్నయన్నారు. విద్యార్థినిలు దేనికి కూడా లొంగకుండా వీరనారి ఝాన్సీ భాయి లాగా, సావిత్రిబాయి పూలే లాగ పేరుగాంచాలన్నారు. మంచిగా చదువుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని, మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా మన చుట్టూ చాలా రకాల దుర్మార్గులు ఉన్నారని, ఎవరనీ నమ్మకుండా తమ జాగ్రత్తలు పాటించాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువును కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు భోజిరెడ్డి, మారుతిరెడ్డి, ఆనంద స్వరూప్ షెట్కార్, జీవన్, రాజు, కంగ్టి ఎస్ఐ రాజశేఖర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ వీరమణి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక

## మున్సిపల్ కాంప్లెక్స్ దుకాణాల అద్దె తగ్గింపు

**ఫలించిన వ్యాపారుల, నాయకుల కృషి**

**జహీరాబాద్, జనవరి 28, ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ కాంప్లెక్స్ దుకాణాలను అద్దెలను తగ్గిస్తూ మున్సిపల్ అధికారులు తుది నిర్ణయం తీసుకున్నారు. గతంలో మున్సిపల్ అధికారులు జారీ చేసిన నోటిఫికేషన్‌లో కాంప్లెక్స్‌లోని అన్ని అంతస్తుల దుదకాణాలకు ఒకే ధరను అద్దెగా నిర్ణయించడంతో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నామ రవికిరణ్‌తో పాటు పలువురు వ్యాపారులు అధికారుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జిల్లా అధికారులతో పాటు మంత్రి తన్నీరు హరీష్‌రావు దృష్టికి సైతం తీసుకుపోయారు. ప్రయివేటు దుకాణాల కంటే కాంప్లెక్స్‌లోని దుకాణాలకు అద్దెలు అధికంగా ఉన్నట్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి పోవడంతో వారు స్పందించి దుకాణాల అద్దెలను తగ్గించాలని మంత్రి హరీష్‌రావు సూచనల మేరకు ధరలు తగ్గిస్తూ కొత్తగా నోటిఫికేషన్‌ను మున్సిపల్ అధికారులు విడుదల చేశారు. దుకాణాల అద్దెలు తగ్గించేలా ఆదేశాలు జారీ చేసిన మంత్రి హరీష్‌రావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్, అదనపు కలెక్టర్ రాజర్షీషాలకు నామ రవికిరణ్‌తో పాటు పలువురు వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.

### 4న దుకాణాల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

కొత్తగా ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌లో దుకాణాల కోసం ఆసక్తి గల వ్యాపారులు ఫిబ్రవరి 4వ తారీఖు వరకు మున్సిపల్ కార్యాలయంలో ధరఖాస్తులను సమర్పించాలని మున్సిపల్ కమీషనర్ జి మల్లారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యాపారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ సూచించారు.

## శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి**



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, దాత చంద్రశేఖర్

**నర్సాపూర్, జనవరి 28.ప్రభాతవార్త:**
విధ్యార్థులు పట్టుదలతో చదివి క్రమశిక్షణతో మెలిగి ఉత్తమ పలితాలు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోమించాలని ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిదిలోని చిప్పల్‌తుర్తి గ్రామంలో ఆ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఎల్లయ్య కుమారుడు ఎం.చంద్రశేఖర్ అధ్వర్యంలో గ్రామ పాఠశాల విధ్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి ముఖ్య అతిథగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చేతుల మీదుగా పాఠశాలలోని విధ్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు పట్టుదల, క్రమశిక్షణ, కృషి తో చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.ఈగ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విధ్యనభ్యసించిన ఎం.చంద్రశేఖర్ సాఫ్ట్ వేర్ ఉద్యోగంలో చేరి ఉన్నత శిఖరాలకు చేరారని తెలిపారు. ఈ మేరకు చంద్రశేఖర్‌ను ఆదర్శంగా తీసుకొని విధ్యార్థులు పట్టుదలతో చదవాలన్నారు.ఎం.చంద్రశేఖర్ ఉదార స్వబావంతో తమ సొంత గ్రామమైన చిప్పల్‌తుర్తి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విధ్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా సాఫ్ట్ వేర్ చంద్రశేఖర్ నె ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శాలూవాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తో పాటు పిఏసిఎస్ ఛైర్మన్ మాచునూరి రాజుయాదవ్, జడ్‌పిటీసి బాబ్యానాయక్, ఆత్మ కమిటీ ఛైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్, ఎంపిటిసీ సంధ్యరాణి చత్రునాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకు లు అశోక్‌గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి,ఏఎంసి వైస్ ఛైర్మన్ హాబీబ్‌ఖాన్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, నాగేశ్, మాజీ ఉప సర్పంచ్ ఎల్లయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను సందర్శించిన ఎమ్మెల్యే



బ్యాటింగ్ చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితరులు

**నర్సాపూర్, జనవరి 28.ప్రభాతవార్త**
నర్సాపూర్ పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో జరుగుతున్న గ్రీన్ స్టార్ క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం నర్సాపూర్ ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ లో బాగంగా శనివారం జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ ను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి టాస్ వేసి బ్యాటింగ్ చేసి ప్రారంబించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ను సందర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ని టోర్నమెంట్ నిర్వాహకులు శాలూవాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తో పాటు ఆత్మ కమిటీ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్‌గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ రాజుయాదవ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ హాభీబ్‌ఖాన్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, కుమ్మరి నాగేశ్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు దావూద్ తదితరులు పాల్గొన్నారు.



సర్పంచులకు, పంచాయితీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్న రాఘవరావు

## గ్రామాల అభివృద్ధికై పాటుపడదాం

**-సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో డిఎల్‌పిఓ**

**న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధికి తమ వంతు పాటు పడాల్సిన అవసరం ఉందని డిఎల్‌పిఓ రాఘవారావు సూచించారు. శనివారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులతో గ్రామాల అభివృద్ధికై ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. గ్రామాల అభివృద్ధికి, పారిశుద్యానికి పాటించాల్సి పద్ధతులపై అవగాహన, సూచనలు, సలహాలు చేశా. కార్యక్రమంలో ఎంపిఓ బి సురేష్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీరప్ప గొర్రెకాపరుల సంఘం అధ్యక్షుడిగా నాగరాజు



నూతనంగా అధ్యక్షుడిగా ఎన్నికైన గూడెం నాగరాజును సన్మానించిన దృశ్యం

**జోగిపేట, జనవరి 28, ప్రభాతవార్త:** బీరప్ప గొర్రెకాపరుల సంఘం అధ్యక్షునిగా గూడెం నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జోగిపేటలోని కుర్మ ఉన్ని సంఘంలో శనివారంనాడు గొర్రెల కాపరుల సహకార సంఘం ఆ శాఖ ఎన్నికల అధికారి విజయలక్ష్మి, ఆడిటర్ నరేష్ సమక్షంలో నిర్వహించారు. ముందుగా సభ్యులందరూ డైరెక్టర్లను ప్రతిపాదించగా అధ్యక్ష ఎన్నిక ప్రశాంతగా జరిగింది. ఇందులో శ్రీ బీరప్ప గొర్రెల కాపరు సహకార సంఘం జోగిపేట అధ్యక్షుడిగా గూడెం నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కడాల రాములు, ఉపాధ్యక్షులుగా గొర్లకాడి వెంకటేశం, డైరెక్టర్లుగా మాసగోని లక్ష్మన్, కడాల మల్లేశం, ఊస నాగరాజు, బీర్ల అనిల్, గూడెం భాగ్య, బక్కమొల్ల శికలలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అనంతరం కురమ సంఘం సభ్యుల సమావేశం నిర్వహించి నూతన అధ్యక్ష,కార్యదర్శులను ఎన్నుకున్నారు. ఇందులో కురుమ సంఘం పట్టణ అధ్యక్షుడిగా మల్లయ్య, కార్యదర్శిగా చిందం కుమార్, ఉపాధ్యక్షుడిగా గొర్లకాడి మల్లేశం, డైరెక్టర్లుగా బుర్రగోని హరీష్, చిందం మల్లేశ్, గొల్ల వెంకటేశం, శ్రీనివాస్, మామిడిపల్లి శ్రీనివాస్, కడాల మల్లయ్య, కోశాధికారిగా ఊస జోగినాథ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కుర్మ యూత్ అధ్యక్షులుగా ఊస శివశంకర్, ఉపాధ్యక్షులుగా దండు మల్లేశం, కార్యదర్శిగా బి. మల్లేశం, డైరెక్టర్లుగా శంకర్, శివక్రిష్ణ, శ్రీకాంత్, పవన్‌కుమార్, మహేందర్, జోగినాథ్‌లు ఎన్నికైనారు.

## జలహనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న అశోక్‌గౌడ్ పద్మ దంపతులు తదితరులు

**నర్సాపూర్, జనవరి 28.ప్రభాతవార్త:**
నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులో గల పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం, రథసప్తమీ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ సంధ్య దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ పద్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్బంగా అశోక్‌గౌడ్‌పద్మ దంపతులు శ్రీ జలాంజనేయస్వామికి పంచామృతాబిషేకం చందన లేపనం, ప్రత్యేక పూజలు ఆలయ పురోహితులు రాధాకృష్ణశర్మ. రాజు, శివ పంతుళ్ళ వేద మంత్రాలతో ఘనంగా నిర్వహించారు.ఈ ప్రత్యేక పూజలకు హాజరయిన భక్తులకు ఆలయ కమిటీ ఛైర్మన్ వడ్ల సుధాకర్‌చారి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు.అంతేగాక టిపిసిసి రాష్ట్ర నాయకులు ఆంజనేయులుగౌడ్ సంధ్య దంపతులు సైతం తమ వివాహ వార్షికోత్సవం సందర్బంగా శ్రీ జలాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ పద్మ దంపతుల తో పాటు నూతన గౌడ సంఘం అధ్యక్షులు యాదాగౌడ్, ఆలయ కమిటీ ఛైర్మనన వడ్ల సుధాకర్‌చారి, ఆలయ పూజారులు రాధాకృష్ణశర్మ, శివ, రాజు అన్నదాతలు రమాకాంత్, రఘురాములు, కొడిప్యాక సర్పంచన బాబుయాదవ్,నరేవ్‌యాదవ్, పీర్థ్వీరాజ్, దేవేందరన తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**రాయపోల్,జనవరి 28, ప్రభాతవార్త** గ్రామాల అభివృద్దే బీఅర్ఎస్ ప్రభుత్వ లక్ష్మమని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామంలో పలుకుల సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు. అంతకు ముందు గ్రామంలో బీఅర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేసిన అభివృద్ది పనులే బీఅర్ఎస్ పార్టీని రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని, ఈ సారి కూడ బీఅర్ఎస్ పార్టీని తెలంగాణ ప్రజలు మళ్లీ ఎన్నుకుంటారని అన్నారు.ఎన్ని పార్టీలు వచ్చిన ఎందరూ నాయకులు వచ్చిన ప్రజలు వారిని నమ్మె ప్రసక్తి లేదన్నారు.దుబ్బాక ఉద్యమాలకు పురిటిగడ్డ అని,తెలంగాణ సాధనలో ఎంతో కీలకపాత్ర పోషించిందని అన్నారు. గత ఉప ఎన్నికలలో దుబ్బాక ప్రజలకు మాయమాటలు చెప్పి గెలిచారని, కాని ఇప్పుడు దుబ్బాక ప్రజలు వారిని నమ్మె ప్రసక్తి లేదని తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన దుబ్బాకలో ఎగిరేది బీఅర్ఎస్ జెండా అన్నారు అన్నారు. ఆనంతరం పలు పార్టీల నుండి ఎంపీ సమక్షంలో బీఅర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గ బీఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి,జడ్పిటీసీ లింగాయపల్లి యాదగిరి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఇప్ప లక్ష్మి, గ్రామ సర్పంచ్ నిర్మల రాజిరెడ్డి, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ పాల రవీందర్‌గౌడ్, రైతుబంధు మండల అధ్యక్షులు రేకుల మున్నా, నాయకులు రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, పాల రామగౌడ్, వెంకట్‌గౌడ్, కల్లూరి శ్రీనివాస్, తిగుళ్ల స్వామి, ఎండి జాఫార్,మల్లారెడ్డి, సత్యనారాయణ, షాదుల్లా, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు



స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకుంటున్న విద్యార్థులు

## ఘనంగా స్వయం పాలన దినోత్సవం

**నాగల్‌గిద్ద, జనవరి 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాగల్‌గిద్ద గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జిల్లా కలెక్టర్‌గా దత్తు, జిల్లా విద్యాశాఖ అధికారిగా కల్పన, ప్రధానోపాధ్యాయులుగా స్వప్న, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్, టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ రమేష్ పాటిల్, ఉపాధ్యాయులు వెంకట్రావ్, విజయ్‌కుమార్, ప్రహ్లాద్, అనిత, గౌరమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## సూర్యభగవానుడి ఆశీస్సులు అందుకున్న భక్తులు

**న్యాల్‌కల్, జనవరి 28, ప్రభాతవార్త:** ఆరోగ్య ప్రధాత, ప్రత్యక్ష దైవం సూర్యభగవానుడి జన్మదినాన్ని పురష్కరించుకుని మండలంలోని మంజీరా నది తీరంలో రాఘవాపూర్ గ్రామ శివారులోని పంచవటి క్షేత్రంలో కొలువున్న సూర్యభగవానుడి ఆలయంలో రథ సప్తమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో భక్తులు ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలో ఒక్క న్యాల్‌కల్ మండలంలోని రాఘవాపూర్ గ్రామ శివరులోనే సూర్యభగవానుడి ఆలయం ఉంది. ఆయా ప్రాంతాల నుంచి చేరుకున్న భక్తులు మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి పంచవటి క్షేత్రంలోని సూర్యభగవానుడు, సాయిబాబ, దత్తాత్రేయ, శ్రీ వేంకటేశ్వరుడు, ద్వాదశజ్యోతిర్లింగాలను, అక్షర స్వరూపిణి శ్రీ సరస్వతి మాత ఆలయాల్లో అర్చకులు మంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు సకల మతస్థాపిక సద్గురువు కాశీనాథ్ బాబ ఆశీస్సులు అందుకున్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జనవరి 28, ప్రభాతవార్త:**
మన బిన్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది ఎం.ఎ ముఖీమ్ సౌజన్యంతో మున్సిపల్ కౌన్సిలర్ ఆలియాస్ షరీఫ్ అధ్వర్యంలో శనివారం క్రికెట్ టౌర్నమెంట్‌ను ప్రారంభించారు. ఇందులో వారం రోజుల పాటు 40టీమ్‌లతో ఈ టౌర్నమెంట్‌ను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ న్యాయవాది ఎం.ఎ ముఖీమ్ మాట్లాడుతూ టౌర్నమెంట్ అనగానే క్రికెట్ ప్లేయర్లను వేరేవేరే ప్రాంతాల నుండి తీసుకువచ్చి ఆడిపిండచం జరుగుతుందన్నారు. కాని ఈ టౌర్నమెంట్‌లో కేవలం సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన క్రికెట్ ప్లేయర్ల్న మాత్రమే వారి ద్వారానే ఈ పోటీలో తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ విధంగా చేయడం ద్వారా మన సంగారెడ్డి నియోజకవర్గం ప్రాంతానికి సంబంధించిన ప్లేయర్లను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇందులో విన్నర్ బహుమతి 50వేలు, రన్నర్ బహుమతి 30వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, మాజీ కౌన్సిలర్ ఎజాజ్, సత్తయ్యయాదవ్, మునిపల్లి వెంకటేశం, మున్సిపల్లి రమేష్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన సర్పంచి



ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని సన్మానిస్తున్న సర్పంచి గోదావరి

**కొల్చారం, జనవరి28 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరస్వతి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని స్థానిక సర్పంచి తిరుణగారి గోదావరి వెంకటరాములు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల, జెడ్పీటీసీ మేఘమాల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందపురం సావిత్రిరెడ్డి, వార్డు సభ్యులు ప్రవీణ్, సర్పంచి నెల్లి కిష్టయ్య, బీఆర్ఎస్ నాయకులు కాశీనాథ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయితీ పాలకవర్గం, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబీకులను పరామర్శించిన మంత్రి



బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న దృశ్యం

**నంగునూర్, జనవరి 28, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అంక్షపూర్ గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మంత్రి హరీష్‌రావు బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే అదే గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త యాదగిరి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు సోమిరెడ్డి, సారయ్య, మైపాల్‌రెడ్డి, రమేష్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వెంటకరెడ్డి, మల్లయ్య, రుక్మారెడ్డి, బిక్షపతి నాయక్ ఉన్నారు.

### మైలో ద్వారా తయారు చేయబడిన డైపర్లు

మైలో క్లాత్ డైపర్లు ఇండియానే ఓఈకేఓ-టెక్స్ ధ్రువీకరణ పొందిన మొట్టమొదటి క్లాత్ డైపర్లు. వీటిలో శిశువు శరీరానికి హాని కలిగించే ఎటు వంటి హానికర రసాయనాలు ఉండవు. ఈ డైపర్లకు పిల్లలకు సరిపడేలా పొడవు అండ్ నడుము వెడల్పును సెట్ చేసుకునేందుకు వీలుగా స్నాప్ గండీలు ఉంటాయి. పిల్లలకు ఈ డైపర్లు చర్కగా సరిపోతాయి. నీరు కూడా చోరబడకుండా ఈ క్లత్ డైపర్లు రక్షణ కల్పిస్తాయి.వీటిని చాలా సులభంగా ఉతికి శుభ్రం చేయవచ్చు.